# సంసారం—సాగరం!

★

రచన : శ్రీమతి వసంత రామానుజం



ఆ రోజు సాయంకాలం ఆఫీసువదలిన వెంటనే ఉసూరు మంటూ యింటికి వచ్చారు. బడలికగా వున్నందు వలన, బట్టలు మార్చుకొని, పంచ కట్టుకున్నారు. ఎండ వేడిమికి తట్టుకోలేక "శ్రీరామచంద్రా!" అని కుర్చీలో కూర్చొని, ఎక్కడో వంట గదిలోవున్న భార్యా రత్నాన్ని—

"ఏమేవ్! అపర అన్నపూర్ణాదేవి నేనువచ్చి చాలా సేపు అయింది. దయచేసి కాఫీ అయినా కొంత నా ముఖాన పడవేస్తావా?" అని శారదను స్తుతించారు.

ఆ మాటలు విన్న శారద రుసరుసలాడుతూ "మీకు కాఫీ ఒక్కటే తక్కువయింది. ఆఫీసు క్యాంటీనులో త్రాగి రాలేకపోయారా? కాఫీపొడి అయిపోయింది మొర్రో అని రెండు రోజులు ముందుగా చెపుతూవుంటే వినిపించుకోవడం మానేశారు. ఇదిగో యీ మంచినీళ్ళు త్రాగి, బజారుకు వెళ్ళి మనకు అప్పులిచ్చే కొట్టువాని దగ్గరనుండి యింటికి కావలసిన సామాన్లు తీసుకురండి. అని నీళ్ళగ్లాసు చేతికిచ్చి, సామాన్లు జాబితా కూడా యిచ్చింది.

నీళ్ళుత్రాగి, ఆ జాబితా చూస్తే అరఠావు పొడవున వ్రాసివుంది. బియ్యంనుండి వుప్పు దాకా, అన్ని వ్రాసి వున్నది. దాన్నిచూచి ఆశ్చర్యంతో "ఏమే శారదా! నీవు ఏదైనా అంగడి పెడుతున్నావా? ఇంత సామాన్లు మనయింటికేనా? అయినా మొదటి తేదికి కదా, బాకీ చెల్లించి యింటికి కావలసిన సామాన్లు తెచ్చాను. నాలుగు రోజులు అయినా కాలేదు, అప్పుడే అయి పోయిందా?" అని ప్రశ్నల వర్షం కురిపించారు.

శారద "హూ! ప్రశ్నలకు మాత్రం తక్కువలేదు. అయినా యీ ఇంటిలో మనమిద్దరం వుంటే ఫరవాలేదు. మీ వంశం ఆచారాలతో, మహా వృక్షంలాగా వ్రేళ్ళు పాతుకొని వ్యాపించియున్నది. మన సంసారం సంఖ్య ఎంతమందని, ఏదైనా ఆలోచించారా? తొమ్మిదిమంది. మిమ్మల్ని, నన్ను చేరిస్తే పదకొండు సంఖ్యగా పెరుగు తుంది. వీరందరికి వండిపెట్టి, వండిపెట్టి నా జీవితమే సగం చచ్చిపోయింది. మనయింటి ఎదురుగావుండే పెద్ద పెద్ద అత్తగారాలు యిద్దరు పుట్టినపుడే చూచివుంటే యిలాగ కష్టపడేవాళ్ళము గాము. "ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలు" అని వ్రాసివుంది మన యింటికి మాత్రం గాదు, అని లెక్చరు దంచింది.

శారదను చూస్తూవుంటే నమిలి మ్రింగేద్దామా అని తోచింది అతనికి. "నా ఖర్మ యింటికి వస్తేను నా మీద మేనేజరులాగా అధికారం చలాయిస్తుంది. ఎనిమిదిమంది పుడితే నేమి, తొమ్మిదిమంది పుడితే నేమి? భగవంతుడు యిచ్చిన పిల్లల్ని కాదని, కుటుంబనియంత్రణ ఆపరేషన్ చస్తే చేసుకోను." సామానులు తేవడానికి సంచులు, గిన్నెలు, డబ్బాలు నా ముఖాన పడవేయి తప్పుతుందా అన్నాడు.

శారద పెద్దమ్మాయిని పిల్చి "అమ్మా లక్ష్మి! నాన్న గారు యింటికి కావలసిన బియ్యం, పప్పు, నూనెలు తెస్తారు. వాటికి కావలసిన డబ్బాలు, సీసాలు తెచ్చి యివ్వమ్మా" అని వంటగదిలోనికి వెళ్ళింది.

లక్ష్మి 'అలాగే' అన్నది.

వారికిమాత్రం వారిమీదనే చికాకుగావుంది, తెల్ల

వారి 6 గంటలకు ఆఫీసుకు వెళ్ళి, సాయంకాలం 6 గంటలకు వస్తారు. వచ్చిన వెంటనే భార్యా ఏదో పని పెడుతుంది. ఏనాడైనా హాయిగా కూర్చుందాము అనే ఆశ లేదు. ప్రతిరోజు పిల్లల్లో ఒకరికి జబ్బుగా వుంటుంది. వాళ్ళను హాస్పిటలుకు తీసుక వెళ్ళాలి. ఇలాగ సుఖం అనేది లేకుండా పోయింది

భార్య చెప్పే మాటల్లో కొంత న్యాయం వుంది. ఆమె కూడా యంత్రంలాగ పిల్లల్ని కనడం, వారికోసం కష్టపడడం చాలా బాధగానే వుంటుంది. ఆనాడే మా యింటి ఎదురుగావుండే "చిన్న కుటుంబమే చింతలులేని కుటుంబము. ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలు" అనే బోర్డును చూచి, వాటిప్రకారం పాటించివుంటే యీ బాధలు కలిగేవి కావు. వారి వంశంలో అందరికి ఎక్కువ సంతానం కలిగారు. అందువలన వారుకూడ ఎక్కువ సంతానము కలగాలని ఆపరేషన్ చేయించుకోలేదు.

ఇలాగ ఆలోచిస్తూ వుండగా లక్ష్మి కాళీ సంచులు తీసుకొని "పదండి నాన్నగారు వెళదామా" అన్నది.

"ఓసే శారదా! నేను బజారుకు వెళ్ళొస్తా" అని చెప్పి బయలుదేరారు. ఇంతలో శారద "ఇది కాస్త త్రాగి వెళ్ళండి" అని కాఫీగ్లాసు చేతికందించింది.

ఆ గ్లాసు తీసుకొని ఆశ్చర్యంతో "ఇప్పుడే కదా కాఫీపొడి లేదన్నావు అంతలోగా ఎలా వచ్చింది" అన్నారు.

(సశేషం)

WECO

మోటార్లు-పంపులు

మరియు

మోనోబ్లాక్‌లు

IS No. 325

- చక్కని పరుగు.
- చిరకాల మన్నిక.
- ఖర్చులో తక్కువ.

మా తయారింపులు

- 3 ఫేస్ ఎలెక్ట్రిక్ మోటారులు.
- సింగిల్ ఫేస్ మోటారులు.
- సెంట్రిఫ్యూగల్ పంపులు.
- డొమెస్టిక్ పంపులు.
- మోనోబ్లాక్ సెట్స్.



: తయారించువారు :

Phone Offiee: 87-206 Resi: 32510 Grams: "TERMINALS"

వేక్‌ఫీల్డ్ ఇంజినీరింగ్ కంపెని

పీలమేడు [తపాల పెట్టె నెం. 1623] కోయంబత్తూరు-641 004.

స్టాకిస్టులు:—శ్రీ వరదరాజా ఏజెన్సీస్, 4-5-168, మహాకాళి స్ట్రీట్, సికిందరాబాద్-500 003.

**Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600001.**
**Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-600001.**